ప్రతిపక్షం

www.prathipaksham.in

బుధవారం 22.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 211 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



వుమెనిండియా సెమీస్ కు చేరడం కష్టతరమే 12



అదుపు తప్పుతున్న మంత్రులు

'ఎవరికి వారే యమునా తీరే'

- ప్రభుత్వం, పార్టీకి తలబొప్పి కట్టేలా
- రోజుకో పంచాయితీతో రచ్చరచ్చ
- ఒకటి ముగియగానే మరొకటి షురూ
- కలకలం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్
- ముందు పొంగులేటి, కొండా మధ్యవార్
- సుస్మిత ఎంట్రీతో సీఎం వైపు తిరిగిన వివాదం
- సయోధ్య కుదిర్చిన డీసీఎం, పీసీసీ చీఫ్
- పట్టు కోల్పోతున్న కాంగ్రెస్ ప్రజా పాలన
- మంత్రుల మధ్య సమన్వయం లేకే విభేదాలు
- సరిదిద్దకుంటే తీవ్ర నష్టం అంటున్న శ్రేణులు
- సీఎం, పీసీసీ చీఫ్, పార్టీ ఇన్చార్జి దృష్టి పెట్టాలని వినతి

గుర్రంపల్లి మాణిక్యప్రభు,స్టేట్ బ్యూరో చీఫ్

హైదరాబాద్, అక్టోబర్ 21: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వానికి ఇప్పుడిప్పుడే ప్రజలలో మంచి పేరు వస్తోంది. కాగా, పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తి చేసుకుంటున్న సమయంలో మంత్రుల మధ్య ఆగాధం పార్టీకి, ప్రభుత్వానికి చెడుపేరు తీసుకొచ్చే ప్రమాదం ఉందని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రెండేండ్ల కాలంలో యేడాది ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇప్పుడిప్పుడే పాలన గాడిలో పడడం, సీఎం రేవంత్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుండడంతో ప్రజలలో ప్రభుత్వ పాలనపై మంచి అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో ఉన్న నిధులతోనే సీఎం పాలన కొనసాగిస్తున్నారన్న అభిప్రాయం ప్రజలలో వ్యక్తం అవుతోంది. ఈ దశలోనే రాష్ట్రంలో కొందరు మంత్రుల మధ్య రోజురోజుకీ పెరుగుతున్న అగాధం కొందరు ఎమ్మెల్యేలు మితిమీరిన స్వేచ్ఛతో పార్టీని, ప్రభుత్వానికి ఇబ్బందులు తెస్తున్నారని పార్టీ శ్రేణులు మండిపడుతున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ మధ్య తలెత్తిన విభేదాలు ఇంకా సమసిపోలేదు. ఈ విభేదాలు ఇంకా పెరుగుతాయని పార్టీ నేతలు అంటున్నారు. మంత్రుల మధ్య విభేదాలు తలెత్తడాన్ని ప్రతిపక్షం పార్టీలు తమ అస్త్రాలుగా చేసుకుంటూ నేరుగా సీఎంపై విరుచుకపడుతున్నారు. దీంతో కొంత కాలంగా ప్రజలలోనూ చర్చ సాగుతుండడం గమనార్హం. కొండా సురేఖ పీఎస్ అక్రమాలపై కూడా సీఎం సీరియస్ అయ్యారు. కొండా సురేఖ కూతురు ఏకంగా సీఎం రేవంత్ ను ద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేయడం వివాదానికి దారితీసింది.

ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆర్థిక ఇబ్బందులు

..:: మిగతా 2లో

పోలీసు అంటే నమ్మకం, భరోసా

మన పోలీసు శాఖ దేశానికే ఆదర్శం


- ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేము
- ప్రాణాలను కూడా పణంగా పెడుతున్నారు
- శాంతిభద్రతలను కాపాడుతున్నారు
- మహిళా అధికారుల సారథ్యం గర్వకారణం
- ప్రభుత్వం వారికి నిరంతరం అండగా ఉంటుంది
- పోలీసు సిబ్బంది పిల్లలకు నాణ్యమైన విద్య
- మావోయిస్టులంతా జన జీవనంలో కలవాలి
- పోలీసు అమరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్
- 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 21: శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'యేటా ఈ రోజు పోలీసు అమరవీరులను స్మరించుకుంటున్నాం. పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా. మనకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాలలో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు 'ఈగల్'బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ

..:: మిగతా 2లో



వచ్చే యేడాది మావోయిజం అంతం

వచ్చే యేడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

11



జపాన్ కొత్త ప్రధానిగా సనే తకాయిచి

జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

11



భూముల సర్వేకు ఫీజుల ఖరారు

- రెండెకరాలలోపు విస్తీర్ణానికి 1,000
- పదెకరాల వరకు 5,000 రుసుము
- అంతకు మించితే అదనంగా ఎకరాకు 500

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 21: వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్‌ను జత చేయడం తప్పనిసరి చేస్తున్న ప్రభుత్వం భూముల సర్వేకు తగు ఫీజులను నిర్ణయించింది. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు భూయజమానులు చెల్లించే ఫీజులో ఐదు శాతం మినహాయించుకుని 95 శాతాన్ని చెల్లించనుంది. రెండెకరాలలోపు విస్తీర్ణానికి వెయ్యి రూపాయల ఫీజు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం మండల సర్వేయర్ ద్వారా ఒక రైతుకు చెందిన నాలుగు సర్వే నంబర్లలోపు భూమిని సర్వే చేయడానికి ఆన్‌లైన్ ద్వారా రూ.275 ఫీజును ప్రభుత్వం వసూలు చేస్తోంది. సబ్ డివిజన్ సర్వే మాత్రం

..:: మిగతా 2లో





పోలీసు కాల్పులలో రియాజ్ హతం

- పోలీసుల తుపాకి లాక్కునేందుకు యత్నం
- వారించినా వినకపోవడంతో పోలీసుల ఫైర్
- అక్కడికక్కడే చనిపోయిన పాత నేరస్థుడు
- హర్షం వ్యక్తం చేసిన నగర ప్రజలు
- పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్

అక్టోబర్ 21: కానిస్టేబుల్ ప్రమోద్ ను శుక్రవారం దారుణంగా హత్య చేసిన పాత నేరస్థుడు రియాజ్ పోలీసు కాల్పులలో హతమయ్యాడు. సీపీ సాయిచైతన్య ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శనివారం సాయంత్రం అతడిని పట్టుకునే క్రమంలో గాయాలయ్యాయి. చికిత్స కొరకు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఖైదీలను ఉంచే గదికి తరలించారు. ఆదివారం నాడు ఉదయం రియాజ్ పోలీసుల వద్దనున్న తుపాకీలను లాక్కుని వారిపై కాల్పులు జరిపే ప్రయత్నం చేశాడు. వారించినా వినకపోవడంతో పోలీసులు ఆత్మరక్షణ కొరకు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతిచెందాడు. శుక్రవారం రాత్రి ఓ కేసులో విచారణ కొరకు రియాజ్ ను పోలీసులు

..:: మిగతా 5లో

కానిస్టేబుల్ ప్రమోద్ అసలైన పోలీస్

- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- మావోయిస్టులు జన జీవనంలో కలవాలి
- మీడియాతో డీజీపీ శివధర్ రెడ్డి

..:: 5లో



నేడు శబరిమలకు ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం శబరిమల ఆలయానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు హైకోర్టుకు ఒక నివేదికను సమర్పించింది. ఆలయ పవిత్రత, ఆచారాలు పూర్తిగా నిర్వహిస్తామన్నారు.

11

దీపావళి వెలుగుల వెనుక చీకట్లు

- మహా నగరంలో భారీగా ప్రమాదాలు
- సరోజినీ కంటి ఆస్పత్రికి బాధితుల క్యూ
- 70 మందికి చికిత్స చేసిన వైద్యులు
- ప్రయివేటు దవాఖానాలలో పలువురి చేరిక





'జూబ్లీహిల్స్' లో 200 నామినేషన్లు

- బరిలో ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు
- ఓయూ జేఏసీ నేతలు, నిరుద్యోగులు కూడా
- రాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 21: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల గడువు

..:: మిగతా 2లో

మద్యం షాపులకు అర్జీల వెల్లువ

- ఒక్కో షాపునకు 400 దరఖాస్తులు
- ఇప్పటి వరకు అందినవి 89,344
- నగరంలోని 615 షాపులకు 31,534 అర్జీలు
- ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం
- గడువును పెంచిన అధికారులు
- 27న లాటరీ పద్ధతిలో దుకాణాల ఎంపిక

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో



హైదరాబాద్, అక్టోబర్ 21: రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందాయని అధికారులు అధికారికంగా ప్రకటించారు. నిజానికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది. ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ కోసం ఓబీసీ జేఏసీ

..:: మిగతా 2లో



'ఆపరేషన్ సిందూర్'కు రాముడే స్ఫూర్తి

దీపావళి సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు లేఖ రాశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్ తన ధర్మాన్ని నిలబెట్టుకుంటూనే, తమకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకుందని అన్నారు.

11